ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 08.09.2024 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాలపై కేంద్ర ప్రభుత్వ బృందాలు నివేదిక అందించగానే అవసరమైన నిధులు విడుదల చేస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు.

2. అర్హులైన జర్నలిస్టు లందరికి ప్రభుత్వం ఇళ్ల స్థలాలు కేటాయిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

3. ఎఫ్ టి ఎల్ , బఫర్ జోన్లలోని నూతన నిర్మాణాలు మాత్రమే కూల్చి వేస్తున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు.

4. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**KISHAN REDDY:**

వరద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా ముందుకు రావాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. కేంద్రం నుంచి ప్రత్యేక బృందాలు వచ్చి సర్వే చేసిన తర్వాత కేంద్రం నిధులు విడుదల చేస్తుందని చెప్పారు. ఈరోజు ఖమ్మం జిల్లా మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలను మంత్రి పరిశీలించారు. ఖమ్మం, దన్సలాపురం, పాలేరు నియోజకవర్గంలో తిరమాలయపాలెం, రాకాసితండా ప్రాంతాల్లో వరద గురించి అధికారులను

అడిగి తెలుసుకున్నారు. వరద బాదితులకు బియ్యం, నిత్యావసర సరుకులు, రగ్గులను అందించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ .... ఇల్లు కోల్పోయిన పేదవారికి తాత్కాలికంగా షెల్టర్ ఏర్పాటు చేయాలని , వంట పాత్రలు, విద్యార్థులకు పుస్తకాలు, నిత్యవసర సరుకుల సరఫరా వంటివి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. వరద బాధితులకు అవసరమైన అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన చేయాలని సూచించారు.

**PTC, ఖమ్మం**

**CM JOURNALIST:**

అర్హులైన జర్నలిస్టులందరికి ఇళ్ల స్థలాలు మంజూరు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. హైదరాబాద్ జవహర్ లాల్ నెహ్రూ హౌసింగ్ సోసైటి లో ఇంటి స్థల కేటాయింపు పత్రాలను అందించారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు, ఇంటి స్థలం, హెల్త్ కార్డులను మంజూరు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రెస్ అకాడమి ఛైర్మన్ శ్రీనివాస రెడ్డి, తదితురులు పాల్గొన్నారు.

**DESK**

**HYDRA – CLARIFY:**

ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ లలో ఉన్న నివాసాలను కూల్చివేయబోమని హైడ్రా కమిషనర్ రంగనాథ్ స్పష్టం చేశారు. అయితే కొత్తగా నిర్మిస్తున్న భవనాలను మాత్రమే కూల్చివేస్తున్నామని ఆయన చెప్పారు. మల్లంపేట్ ట్యాంక్ వద్ద కూల్చివేస్తున్న కట్టడాలు ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్నాయని, బఫర్ జోన్ లో అనుమతులు లేకుండా నిర్మించారని వెల్లడించారు. హైదరాబాద్ లో మాదాపూర్ లోని సున్నం చెరువు, దుండిగల్ లోని కత్వా చెరువును ఆక్రమించి కట్టిన నిర్మాణాలను హైడ్రా ఈరోజు కూల్చివేస్తోంది. ఇదిలా ఉండగా, అక్రమ కట్టడాల కూల్చివేతలను నిలిపి వేయాలని కోరుతూ యజమానులు ఆందోళన చేయడంతో అక్కడ కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది.

**DES/ PTC**

**ADD HYDRA CLARITY:**

చెరువులు, కుంటలు, బఫర్ జోన్లు, ఎఫ్ టి ఎల్ ప్రాంతాల్లో ఇళ్లు, ఇళ్ల స్థలాలు, భూములు కొనరాదని హైడ్రా కమిషనర్ రంగనాథ్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. స్థలాలు కొనేముందు ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లపై సందేహాల నివృత్తి కోసం HMDA LAKES వెబ్ సైట్ ను సందర్శించాలని లేదా హైడ్రా ను సంప్రదించాలని సూచించారు.

**DESK**

**SANGAREDDY-HYDRA:**

సంగారెడ్డి జిల్లా, అమీనాపూర్ లో కూడా హైడ్రా అధికారులు అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపడుతున్నారు. హెచ్ ఎం టి కాలనీ, వాణి నగర్ ప్రాంతాల్లో కూడా పోలీస్ బందోబస్తు మధ్య అక్రమ కట్టడాల కూల్చివేత కొనసాగుతోంది.

**PTC**

**CONGRESS:**

రాష్ట్రంలో వరద బాధితులను ఆదుకునేందుకు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, కార్పోరేషన్ ఛైర్మన్లు, ప్రభుత్వ సలహాదారులు తమ రెండు నెలల జీతాన్ని విరాళంగా ప్రకటించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సూచనల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇదిలా ఉండగా, హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజ్ అసోసియేషన్ తో పాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు కలిసి 3 వేల రూపాయలు విలువ చేసే అత్యవసర వస్తువుల కిట్లను ఖమ్మం వరద బాధితులకు పంపించారు. 10 వేల కిట్లతో కూడిన లారీని మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు జెండా ఊపి ప్రారంభించారు.

**DESK**

**WEATHER:**

రాష్ట్రంలో రానున్న 72 గంటల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింగది. పలు జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికను జారీ చేసింది. మహబూబూబాబాద్, ఖమ్మం జిల్లాల్లో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఆదిలాబాద్, కొమరమ్ భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల,జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. హైదరాబాద్ లో ఓ మాదిరి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఇదిలా ఉండగా, నగరంలో కొన్ని చోట్ల ఈ మధ్యాహ్నం భారీగా వర్షం కురిసింది.

**DESK**

**MUNNERU**

వారం ఎడతెరపి తర్వాత గత రాత్రి కురిసిన భారీ వర్షంతో మున్నేరుకు మళ్లీ వరద పోటెత్తింది. నీటిమట్టం 16 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన అధికారులు, లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. వాగు ఖమ్మం నగరం గుండా ప్రవహిస్తుండడంతో ప్రమాద ముప్పు పెరుగుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా అధఇకారులతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులతో సమావేశమయ్యారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన అన్ని సహాయక చర్యలు తీసుకోవాలని సూచించారు.

**PTC, KHM**

**FLOOD VIJAYAWADA**

విజయవాడలో వరద పరిస్థితి క్రమంగా అదుపులోకి వస్తోంది. బుడమేరు మూడు గండ్లను నిన్న పూడ్చి వేశారు. ప్రకాశం బ్యారేజీ రిపేర్ పనులు కొనసాగుతున్నాయి. గేట్ నంబర్ 67, 69 వద్ద కాంక్రీట్ తో కౌంటర్ వేయిట్ ఏర్పాటు చేస్తున్నారు. ఇలా ఉండగా, బంగాళఖాతంలో ఏర్పడిన తుఫాన్ కారణంగా ఒడిస్సా, బెంగాల్ తీర ప్రాంతం, ఉత్తర కోస్తాంధ్రకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాలు, వరదల కారణంగా ఆంధ్రప్రదేశ్ లో ఇప్పటి వరకు 45

మంది మరణించారని ప్రభుత్వం తెలిపింది. ఇందులో 35 మంది ఎన్టీఆర్ జిల్లాకు చెందినవారు.

**DESK**

**DK ARUNA**

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని మహబూబ్ నగర్ ఎంపి డికే అరుణ కోరారు. వనపర్తి జిల్లా, అమరచింతా మండలం, మస్తీ పూర్ లో.. కేంద్ర ప్రభుత్వ నిధులు, CSR నిధులతో కోటి 10 లక్షల వ్యయంతో నిర్మించిన నిధులతో కొత్తగా నిర్మించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతన భవనాన్ని ఆమె ప్రారంభించారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం పిఎంశ్రీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు డికే అరుణ తెలిపారు.

**PTC WNPRTHY**

**BANDI SANJAY:**

కరీంనగర్ లో ఈరోజు జరిగిన గురువందనం కార్యక్రమానికి కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ప్రాంతీయ ఉపాధ్యాయుల సంఘం కరీంనగర్ జిల్లా విభాగం ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులను మంత్రి సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత్ ను విశ్వ గురువుగా నిలిపేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని చెప్పారు.

**PTC, KRM**

**ATHLETICS:**

రాజన్న సిరిసిల్ల జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రేపు సిరిసిల్ల పట్టణం మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలను నిర్వహిస్తామని అసోసియేషన్ అధ్యక్షుడు చిక్కాల రామారావు , ప్రధాన కార్యదర్శి బొజ్జ చంద్రశేఖర్ లు తెలిపారు. 14, 16, 18, 20

సంవత్సరాల లోపు ఉన్న వారు మాత్రమే అర్హులని తెలిపారు. ఈ పోటీల్లో 100, 200, 400, మీటర్ల పరుగు పందెం, షాట్పుట్, జావలిన్ త్రో, లాంగ్ జంప్ పోటీలు ఉంటాయని పేర్కొన్నారు. జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఈనెల 19న హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు.

**PTC**

**PRAJAVANI:**

హైద్రాబాదు మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ లో ఎల్లుండి నిర్వహించ వలసిన ప్రజావాణి కార్యక్రమాన్ని ఈనెల 11వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రజా పాలన ప్రత్యేక అధికారి దివ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్జీలను స్వీకరించేందుకు మంగళవారం , శుక్రవారం ప్రజావాణి నిర్వహిస్తోం దనీ, అయితే ఈనెల 10వ తేదిన ప్రజాభవన్ లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరగనున్న నేపథ్యంలో ప్రజావాణి తేదిని మార్చినట్లు ఆమె తెలిపారు.

**PTC**

**HARISH RAO:**

కాంగ్రెస్ పాలనలో రైతులు అనేక దురవస్థలను ఎదుర్కొంటున్నారని బిఆర్ఎస్ నాయకులు హరీష్ రావు ఆరోపించారు. హైదరాబాద్ లో మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి పాలనలో ఇప్పటి వరకు 475 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు,. రైతు రుణమాఫీని ఎగ్గొట్టడానికి పొంతనలేని సాకులను ప్రభుత్వం చూపిస్తుందని హరీష్ రావు ఆరోపించారు.

**DESK**